# ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు షురూ..



దరఖాస్తుఫాంల జిరాక్స్‌లను ప్రజలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

- మొదటి రోజే ప్రజా పాలన గందరగోళం
- దరఖాస్తుఫాంలు లేక ప్రజలు ఇబ్బందులు
- నింబోలిఅడ్డాలో ఫాంలు లేక జిరాక్స్‌లు తెపించి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు
- ఏ బస్తీ దరఖాస్తులు ఎక్కడ ఇవ్వాలో తెలియక స్థానికుల అవస్థలు
- దరఖాస్తుకు రేషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో వెనుదిరిగిన ప్రజలు

అంబర్‌పేట/ కాచిగూడ/ గోల్నాక, డిసెంబర్ 28: అంబర్‌పేట నియోజకవర్గంలోని కాచిగూడ,అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లలో ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ షురూ.. అయ్యింది. గురువారం మొదటి రోజే దరఖాస్తుల స్వీకరణలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని సెంటర్లలో సమయానికి అధికారులు రాకపోవడంతో ప్రజలు నిరీక్షించారు. ఒక్కొక్క డివిజన్‌లో నాలుగు టేబుల్స్ వేసి దరఖాస్తులు స్వీకరించారు. అభయహస్తం కింద మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, చేయూత పథకాలకు దరఖాస్తును స్వీకరించారు. అయితే మొదట ఇంటింటికీ వచ్చి దరఖాస్తులు ఇస్తారని అధికారులు ప్రకటించారు. కాని ప్రజలు ఒక్కసారిగా ప్రజాపాలన కేంద్రాలకు తరలిరావడంతో వారి దగ్గర ఉన్న కొద్దిపాటి దరఖాస్తు ఫాంలు అయిపోయాయి. నింబోలిఅడ్డా కార్యాలయంలో దరఖాస్తులు అయిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలేరు సొంత డబ్బులతో దరఖాస్తు ఫాంలను జిరాక్స్ చేయించి ప్రజలకు పంపిణీచేశారు. మొదట తాము ఇచ్చిన దరఖాస్తులు మాత్రమే తీసుకుంటామని చెప్పిన అధికారులు తర్వాత జిరాక్స్ కాఫీలను కూడా తీసుకున్నారు. చాలా మంది ప్రజలు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడ్డారు. తమకు దగ్గరలో ఉన్న కేంద్రానికి వెళితే ఇక్కడకాదని అధికారులు వందలాది మందిని వెనక్కి పంపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గోల్నాకలో..** ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు బారులు తీరారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అంబర్‌పేట డివిజన్ న్యూపటేల్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఎంసీహెచ్ కమ్యూనిటీ హాల్, రఘునాథ్‌నగర్ కమ్యూనిటీ హాల్, ప్రేమ్‌నగర్ కమ్యూనిటీహాల్ , గోల్నాక డివిజన్ లంకబస్తీ కమ్యూనిటీహాల్, గంగానగర్ కమ్యూనిటీహాల్‌లో దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరారు. కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్ గంగానగర్ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.



గోల్నాక గంగానగర్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్

## దివ్యాంగులకు అండగా ఉంటా..

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న రాజేందర్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 28 : దివ్యాంగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ ఇండియా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం గాంధీ నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని విధంగా 5లక్షల 46వేల మంది దివ్యాంగులకు నెలకు రూ. 4,116 పెన్షన్ అమలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వారు సన్మానించారు. వేదిక వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు తుండుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి బెస్తా యాదగిరి, పైడికుమార్, ముషీరాబాద్ సంఘం నాయకులు ధనమ్మ, శబరీ, హనుమాన్‌నాయక్ , భాస్కర్, సైదులు. పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం..

కాచిగూడ,డిసెంబర్ 28: ఆర్టీసీ బస్సుల్లో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యమని బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సమస్యల పరిష్కరించేందుకు నేడు(శుక్రవారం)మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు సమస్యలు, సందేహాలుంటే 9000 406069 నంబర్‌కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జ్ పనులు ప్రారంభం



అంబర్‌పేట అలీకేఫ్ నుంచి మూసారాంబాగ్ వరకు మూసీపై రూ.52 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సంబంధిత అధికారులతో కలిసి బ్రిడ్జ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

– గోల్నాక, డిసెంబర్ 28

## ముషీరాబాద్‌లో..

చిక్కడపల్లి/ కవాడిగూడ, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ముషీరాబాద్‌లో నియోజకవర్గంలో గురువారం నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమమైంది. ఉదయం 8 నుంచి ప్రారంభం అవుతుందని అధికారులకు చెప్పినా కొన్ని సెంటర్‌లల్లో ఉదయం 9 గంటలవరకు కూడా ప్రారంభం కాలేదు. దరఖాస్తు ఫాంలను పొదుపు సంఘాల మహిళలు ఇంటింటికీ తిరిగి అందజేసినా అవి అందరికీ అందలేదని మహిళలు వాపోయారు. దీంతో దరఖాస్తుల ఫాంల జీరాక్స్‌లను కొన్ని చోట్ల రూ.30కి కొనుగోలు చేశారు. ఉదయం 8 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అధికారులు చెప్పారు. కానీ బాగ్ లింగంపల్లి రాజీవ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో క్యూలైన్‌లో కొద్ది మంది ఉన్నా సాయంత్రం 4 గంటలకే కమ్యూనిటీహాల్ గేటును మూసివేశారు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలు వెనుతిరిగారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు అధికారులు గురువారం దరఖాస్తులను స్వీకరించారు. నియోజక వర్గం పరిధిలోని కవాడిగూడ, భోలక్‌పూర్, ముషీరాబాద్, రాంనగర్, అడిక్‌మెట్, గాంధీనగర్ డివిజన్‌లలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన నాలుగు సెంటర్‌ల వద్ద లబ్ధిదారులు ఉదయం నుంచే బారులు తీరారు. మహిళలకు, పురుషులకు వేర్వేరు కౌంటర్‌లను ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజక వర్గంలోని దరఖాస్తుల స్వీకరణ సెంటర్‌లను సందర్శించి లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ముషీరాబాద్‌లో దరఖాస్తుల స్వీకరణ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోపాల్



దరఖాస్తులు ఇవ్వడానికి క్యూలైన్‌లో వేచి ఉన్న మహిళలు


**PUBLIC NOTICE**

General Public are hereby informed that my clients **1) GOVIND BIJJA,** S/o. Yadagiri, **2) SARITHA BIJJA,** W/o. Govind Bijja, both are R/o. 3-1-294/A-1, Nimboliadda, Kachiguda, Hyderabad, TS have entered into an Agreement of Sale to purchase the H.No. 2-4-877 Adm. 168 Sq.yds, situated at Kachiguda, Hyderabad, TS. and bounded by North: H.No. Public Road, South: H.No. 2-4-884 & 2-4-876/1, East: H.No. 2-4-878, West: Lane from 1) Mumtaz Begum, W/o. Late Mohd Hameed Uddin, 2) Md. Sami Uddin, S/o. Late Mohd Hameed Uddin, 3) Mohammed Fasi Uddin, S/o. Late Mohd Hameed Uddin, 4) Md. Razi Uddin, S/o. Late Mohd Hameed Uddin, 5) Mariya Anjum, D/o. Late Mohd Hameed Uddin, 6) Mohammed Sirajuddin, S/o. Late Mohd Moin Uddin Hassan Saheb alias Pasha, 7) Mohammed Moizuddin Khaled, S/o. Late Mohd Moin Uddin Hassan Saheb alias Pasha & 8) Mohammed Sala Uddin Sajeed, S/o. Late Mohd Moin Uddin Hassan Saheb alias Pasha (Vendors), R/o. Nimboliadda, Kachiguda, Hyderabad, TS for valid sale consideration amount and paid part sale consideration amount to vendors, this is to inform the general public and all concern. If anybody having objections by persons, Financial Institutions etc., if entered into prior Agreements, Deed or Deeds with the above said person, the objection will be raised within Seven days (07 days) form the date of publish of this Notice with strict proof of documentary evidence and contact in the below said address, otherwise my client will pay the balance sale consideration and complete the Registration formalities. Whoever wants to challenge this public notice shall challenge in writing within seven days from the date of this Public Notice and all the correspondence after the prescribed period shall not be considered and treated as null and void.

Sd/- **P.S. NAGESH, M.RAJITHA**, Advocates
H.No. 3-5-385, Flat No.
G-1, Omsree RK Enclave, Vittalwadi,
Narayanaguda, Hyderabad-29.
**Cell: 9885317896.**
Place: Hyderabad, Date: 28-12-2023.


## హుండీ లెక్కింపు..



చిక్కడపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి రామాంజనేయులు, ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ గౌడ్ మాట్లాడుతూ మూడు నెలలకు గాను రూ. 25,93,373 వచ్చినట్లు తెలిపారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 28

## జెండా ఆవిష్కరణ..



కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం గాంధీనగర్‌లో ఆ పార్టీ నాయకులు గుండు జగదీశ్ బాబు, మారి శెట్టి నర్సింగ్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ పార్టీ జెండాను అరవింద్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు గుండు జయేందర్ బాబు, గుర్రం శంకర్, చంద్రకళ, యాదగిరి, సురేందర్, కృష్ణ యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, డిసెంబర్ 28

## కల్చరల్ ఫెస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ, డిసెంబర్ 28: ప్రజాపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చే నెల 26, 27, 28 తేదీలలో పాండిచ్చేరి చిదంబర రహస్యం, కంచిపురం ఆలయాలలో కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధినేత ఫణీంద్ర కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్ధమాన కళాకారుల కోసం వివిధ రాష్ట్రాలలో కల్చరల్ ఫెస్ట్‌లను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెస్ట్‌లో పాల్గొన దలచిన కళాకారులు జనవరి 10వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు ఫోన్ నంబర్ 7901400222లో సంప్రదించాలని వారు కోరారు.


**BEFORE THE HON'BLE CHAIRMAN: DISTRICT CONSUMER REDDRESSAL FORUM : R.R. DISTRICT : AT L.B. NAGAR**
**C.C.No. 385 of 2023**

**Between:**
S. Kiran Kumar ...Complainant
AND
The Manager, HDFC ERGO Genl. Ins. Co. Ltd. & another ...Opposite Parties

**NOTICE FOR APPEARANCE**

To
1. The Manager, HDFC ERGO General Insurance Co. Ltd., # 4th Floor, Office No. 401 & 402, Kuchkulla House, Himayathnagar, Hyderabad-500 029, T.S.

That the above named complainant has filed the above case against the opposite parties for compensation of Rs. 15,00,000/- and the complaint is posted to 25-01-2024 for your appearance. The Vehicle i.e., Maruthi Breeza Car bearing No. TS09 FM 7501 was insured with you, as such you have given policy in favour of the complainant and the same was involved in an accident on 09-3-2023 vide Crime No. 158/2023 of Abdullapurmet P.S. In spite of several times of deposit of process, you are avoiding to receive summons/notice in the above case. As such you are hereby informed to appear before the above the Hon'ble Consumer Forum Court at 10.30 a.m. on 25-01-2024 either in person or through your Advocate duly instructed by you, otherwise, the matter will be decided as per Law.

(By order of the Court)
**G. NARSIMHA,** Advocate
# H.No. 11-13-84/11, Road No. 11/1, North Road, Vasavi Colony, Kothapet, Hyderabad-35, **Cell No. 8977626806.**